విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 15 డిసెంబర్ 2024 పేజీలు : 6 వెల : 2.00

# ఈ స్టూడెంట్ పాటకు సీఎం రేవంత్ రెడ్డి ఫిదా..




**మన వార్త** రంగారెడ్డి జిల్లా చిలుకూరులో సీఎం కార్యక్రమంలో ఓ విద్యార్థి పాడిన పాట అందరిని ఆకట్టుకుంది. సర్కారు స్కూళ్లు, చదువు ప్రాధాన్యతను వివరిస్తూ పాట పాడాడు స్టూడెంట్.విద్యార్థి పాడిన పాటకు అక్కడున్న వారంతా ఫిదా అయ్యారు. చప్పట్లు కొట్టి అభినందించార సీఎం రేవంత్.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా చిల్కూరు రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వారి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు.గురుకుల విద్యార్థులకు అత్యున్నతమైన మెనూ అందిస్తున్నామని సీఎం అన్నారు. నెలలో ఒక్కో వారానికి ఒక్కో మెనూ చొప్పున రెండు సార్లు చికెన్, రెండు సార్లు మటన్ ఇస్తున్నట్లు తెలిపారు. గురుకులాల్లో గత 16 ఏళ్లుగా కాస్మొటిక్ ఛార్జీలు పెంచలేదని, తమ ప్రభుత్వం 200 శాతం పెంచిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మెస్ ఛార్జీలను 40 శాతం పెంచామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత భారీగా ఛార్జీలు పెంచడం ఇదే మొదటి సారి అని గుర్తు చేశారు.

# ఆడపిల్ల పుట్టిందని అమ్మిన తల్లిదండ్రులు




**మన వార్త** ఆడపిల్ల పుట్టిందని సాకలేక తల్లిదండ్రులు అమ్మిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆలస్యంగా తెలిసింది. ఐసీడీఎస్?అధికారులు, పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జూలూరుపాడు మండలం కొమ్ముగూడెంకు చెందిన ఓ మహిళ గత అక్టోబర్ 4న రామవరంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆడ పిల్లకు జన్మనిచ్చింది. అప్పటికే ఒక పాప, బాబు ఉన్నారు. మళ్లీ ఆడ పిల్ల పుట్టిందని సాకలేమని లక్ష్మిదేవిపల్లి మండలానికి చెందిన పిల్లలు లేని దంపతులకు రూ. లక్షకు అమ్మినట్టు తెలిసింది. పిల్లలు లేని దంపతుల వద్ద పసిపాప ఉండడం చూసి స్థానికులు అడిగారు. బంధువుల పాపను తీసుకొచ్చుకున్నామని చెప్పగా అనుమా నించి ఐసీడీఎస్, పోలీసులకు సమాచారం అందించారు. అంగన్?వాడీ సూపర్ వైజర్ లక్ష్మి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నెలలో రెండుసార్లు మటన్..నాలుగు సార్లు చికెన్.. హాస్టళ్లు, గురుకులాలకు కొత్త మెనూ




సర్కార్ హాస్టళ్లు, గురుకుల విద్యార్థులకు శనివారం నుంచి కొత్త మెనూ అందుబాటులోకి రానుంది. ఇప్పటి వరకు అమలవుతున్న డైట్ లో అనేక మార్పులు చేస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం మెనూ సిద్ధం చేసింది. లంచ్ లో నెలలో రెండు సార్లు మటన్, 4 సార్లు చికెన్ పెట్టనున్నారు. మిగతా రోజుల్లో బాయిల్డ్ ఎగ్, ఫ్రైడ్ ఎగ్ వడ్డించనున్నారు.అలాగే బ్రేక్ ఫాస్ట్ లో రోజుకో తీరుగా కిచిడీ, చపాతీ, ఇడ్లీ, వడ, బోండా, పూరి, పులిహోర లాంటి టిఫిన్ తోపాటు రాగిజావ లేదంటే పాలు విత్ బూస్ట్ ఇవ్వనున్నారు. బ్రేక్ టైంలో ఏదైనా పండుతోపాటు స్నాక్స్ టైంలో రోజుకో ఐటెం తీరుగా బాయిల్డ్ పల్లీలు, పెసర్లు, బటానీలు, మిల్లెట్ బిస్కట్లు, అల్లం టీ అందించనున్నారు. శనివారం నుంచి ఈ కొత్త మెనూ సర్కార్ హాస్టళ్లలో అమల్లోకి రాబోతుంది. నెలలో ఒక్కో వారానికి ఒక్కో మెనూ చొప్పున నాలుగు వారాలకు చార్ట్ ను రూపొందించారు.నెలలో ఆరు సార్లు నాన్ వెజ్..సర్కార్ హాస్టళ్లలో ఇప్పటి వరకు ప్రతి ఆదివారం మాత్రమే చికెన్ పెడుతుండేవారు. కానీ ప్రభుత్వ హాస్టళ్ల చరిత్రలోనే తొలిసారిగా విద్యార్థులకు మటన్ పెట్టబోతున్నారు. నెలలో మొదటి ఆదివారం, మూడో ఆదివారం లంచ్ లో మటన్ కర్రీతో బగారా భోజనం పెట్టనున్నారు. అలాగే నెలలో మొదటి బుధవారం, మూడో బుధవారంతోపాటు రెండో ఆదివారం, నాలుగో ఆదివారం చికెన్ తోపాటు బగారా భోజనం వడ్డించనున్నారు.నాన్ వెజ్ భోజనం పెట్టినప్పుడు సాంబార్, పెరుగు కూడా ఉంటుంది. నాన్ వెజ్తినని వారికి ఆ రోజుల్లో మీల్ మేకర్ కర్రీ పెట్టనున్నారు. నాన్ వెజ్ లేని మిగతా రోజుల్లో లంచ్ లో ఉడికించిన గుడ్డు లేదా ఫ్రైడ్ ఎగ్ ఇవ్వనున్నారు.తీరొక్క టిఫిన్స్.. స్నాక్స్ లోకి పౌష్టికాహారం...ఇప్పటి వరకు గవర్నమెంట్ హాస్టళ్లలో బ్రేక్ ఫాస్ట్ గా రాగి జావా, కిచిడీ, ఉప్మా, ఇడ్లీ సాంబార్, టమాట రైస్ మాత్రమే ఇస్తున్నారు. కానీ ఇక నుంచి సాంబర్ ఇడ్లీ, పల్లీ చట్నీతో వడ, బోండా, మసాలా చోలేతో పూరి, ఆలూకుర్మతో చపాతీ, టమటా చట్నీతో కిచిడీ, జీరా రైస్, పుట్నాల చట్నీతో రైస్ పొంగల్, పులిహోర వడ్డించనున్నారు. టిఫిన్ తోపాటు రాగిజావ, బూస్ట్ తో కూడిన పాలు ఇవ్వనున్నారు. బ్రేక్ లోకి అరటిపండు, జామకాయ, పొప్పడి పండు, సపోటా, వాటర్ మెలన్ లాంటి పండ్లను మెనూలో చేర్చారు.స్నాక్స్ లో బాయిల్డ్ శనగలు, బాయిల్డ్ బొబ్బర్లు, బాయిల్డ్ పెసర్లు, బెల్లంతో ఫ్రైడ్ పల్లీలు, మిల్లెట్ బిస్కెట్స్, ఎగ్ బజ్జీ, ఉల్లిగడ్డ పకోడి, అల్లం టీని ఇవ్వనున్నారు.

# రెండేండ్లలో 16 సార్లు పాడైన బైక్

## రూ.30 వేలు పరిహారం ఇవ్వాలన్న కన్జ్యూమర్ కోర్టు




**మన వార్త** రెండేండ్లలో 16 సార్లు బైక్ రిపేర్ తో విసిగిపోయిన కస్టమర్ కు రూ. 30 వేల నష్ట పరిహారం చెల్లించాలని బైక్ కంపనీని స్టేట్ కన్జ్యూమర్ ఫోరమ్ ఆదేశించింది.కరీంనగర్ జిల్లాకు చెందిన బోర్కరి గంగయ్య 2020లో ఐదేండ్ల వారంటీతో హీరో కంపెనీకి చెందిన స్ప్లెండర్ ఐ. స్మార్ట్ బైక్ ను రూ.83వేలు పెట్టి కొన్నాడు. కొన్న కొద్దిరోజులకే రిపేర్ రావడం మొదలైంది. అలా రెండేండ్లల్లో16 సార్లు ఏదో విధంగా బైక్ రిపేర్ కు రావడం, పని మానేసి గ్యారేజ్ చుట్టూ తిరిగాడు. దాంతో విసిగిపోయిన గంగయ్య తనకు కొత్త బైక్ లేదా తన డబ్బు రూ.83 వేలు తిరిగి ఇవ్వాలని హీరో కంపెనీని కోరగా నిరాకరించింది. దాంతో డిస్ట్రిక్ట్ కన్జ్యూమర్ ఫోరమ్ ను సంప్రదించాడు. విచారణ అనంతరం వినియోగదారునికి బైక్ డబ్బులు రూ.83వేలు, మానసిక వేదనకు గురిచేసినందుకుగాను రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని హీరో కంపనీని ఫోరమ్ ఆదేశించింది. డిస్ట్రిక్ట్ కన్జ్యూమర్ ఫోరమ్ ఇచ్చిన తీర్పుతో సంతృప్తి చెందని హీరో కంపెనీ స్టేట్ కన్జ్యూమర్ ఫోరమ్ లో అప్పీల్ చేసింది. రిపేర్ రావడం నిజమే కానీ, బైక్ నాణ్యతలో ఎలాంటి లోపం లేదని బైక్ కంపెనీ నిరూపించింది.అలాగే..కస్టమర్ బైక్ ను రెండేండ్లు నడిపిన తర్వాత పూర్తి పరిహారాన్ని ఇవ్వలేమని హీరో కంపెనీ వివరణ ఇచ్చింది. ఇద్దరి వాదనలు విన్న.. స్టేట్ కన్జ్యూమర్ ఫోరమ్, డిస్ట్రిక్ట్ కన్జ్యూమర్ ఫోరమ్ ఇచ్చిన తీర్పును సరిచేస్తూ.. వినియోగదారునికి రిపేర్లతో ఇబ్బంది పెట్టినందుకు రూ.30 వేలు నష్టపరిహారాన్ని అందించాలని హీరో కంపెనీకి ఆదేశాలు జారీ చేసింది.

# ఇళ్లు లేనోళ్లకే మొదటి ప్రాధాన్యత




**మన వార్త** ఇందిరమ్మ ఇండ్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో వంటగది, టాయిలెట్ సౌకర్యాలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధ్యక్షతన వరంగల్?, గ్రేటర్ వరంగల్ ఇందిరమ్మ నోడల్ ఆఫీసర్లు, కమిటీ సభ్యులతో మంత్రి జూమ్? మీటింగ్? నిర్వహించారు. గ్రేటర్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్?రెడ్డి, దొంతి మాధవరెడ్డి, కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ ఇళ్లు లేనోళ్లకే ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మొదటి ప్రాధాన్యాత ఇవ్వాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని ఆఫీసర్లు, కమిటీ సభ్యులను ఆదేశించారు. ఈ నెల 31 లోగా అర్హుల జాబితా అందించే సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రతి సర్వేయర్? రోజుకు 25 చొప్పున 15 రోజుల్లో 500 గృహాలను సర్వే చేసేలా మొత్తం 619 మంది సర్వేయర్లను నియమించినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతోపాటు త్వరలోనే పెన్షన్లు, రేషన్? కార్డులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికతోపాటు ఇండ్ల నిర్మాణం ఏకకాలంలో కొనసాగించేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. కేఆర్? నాగరాజు మాట్లాడుతూ నిజమైన పేదలకు ఇండ్లు అందించే క్రమంలో అధికారులకు సహకరిస్తామన్నారు. సమావేశంలో గ్రేటర్? మున్సిపల్? కమిషనర్? అశ్విని తానాజీ వాఖడే, నర్సంపేట మున్సిపల్? చైర్?పర్సన్? గుంటి రజిత తదిరులు పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్ ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# చిట్ ఫండ్స్ బాధితులకు మోక్షం ఎప్పుడో...!




వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో చిట్ ఫండ్ సంస్థలు బాధితులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. కడుపు కట్టుకుని పైసా పైసా కూడబెట్టి మిగిల్చిన సొమ్ము దక్కుతుందని భరోసా వచ్చినా నిర్వాహకులు మాత్రం మొండిగానే వ్యవహరిస్తున్నారు.తీసుకుంటే ప్లాట్లు తీసుకోండి.. నగదే కావాలంటే ఆరు నెలలు ఆగాల్సిందేనంటూ షరతులు విధిస్తున్నాయి. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చిట్ఫండ్ సంస్థల మోసాలకు అడ్డులేకుండా పోయింది. ఖాతాదారుల సొమ్ముతో దర్జాగా రియల్ వ్యాపారంలో పెట్టుబడులు గుమ్మరించాయి. అయితే కరోనా సమయంలో పెద్దఎత్తున ఇన్వెస్ట్మెంట్ చేసి ఇరుక్కుపోవడంతో ఖాతాదారులకు చెల్లింపులు చేయలేక చేతులెత్తేశాయి. ఖాతాదారుల సొమ్ముతో తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకున్న కంపెనీలు నెలనెలా పొదుపు మొత్తాలను చెల్లించిన వారికి మాత్రం పంగ నామాలు పెట్టాయి. ఇప్పటికే వేలాది మంది బాధితులు తమ డబ్బుల కోసం పడరాని పాట్లు పడుతున్నారు. వరంగల్, హన్మకొండ పట్టణాలను కేంద్రంగా చేసుకుని కొన్ని రాష్ట్ర వ్యాప్తంగా బ్రాంచీలను ఏర్పాటు చేసి వందల కోట్ల టర్నోవర్తో బిజినెస్ నడిపాయి. చిట్ఫండ్ కంపెనీల ఖాతాదారులకు రూ.లక్షల్లో కాదు.. రూ.కోట్లల్లో కూడా బకాయిలు చెల్లించాల్సి ఉంది. చిట్టి డబ్బులను ఖాతాదారులకు సకాలంలో చెల్లించకుండా దారి మళ్లించి రియల్ ఎస్టేట్ దందాను కొనసాగిస్తూ రూ.కోట్లకు పడగలెత్తారు. అయితే పోలీస్ అధికారుల ఆదేశాలను సైతం కొంత మంది బేఖాతర్ చేయడం లేదని స్థానిక ప్రాంత ప్రజలు సైతం చర్చించుకుంటున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు అందించిన కెపిరెడ్డి



**జహీరాబాద్, డిసెంబర్ 14 (మన వర్తా):** ఉచిత సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందుతున్న సజ్జాపురం కె ప్రసాద్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్టీల్ ప్లేట్లను అందించి వారి గుండెల్లో మరింత గౌరవాన్ని ఏర్పరచుకున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం పీచర్యాగడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సజ్జాపూర్ గ్రామ వాస్తవ్యులు పారిశ్రామికవేత్త కె ప్రసాద్ రెడ్డి భుజించే ప్లేట్లను, గ్లాసు లను అందజేశారు. ఈ సందర్భంగా కెపిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలంటూ, వారి భవిష్యత్తు అభిరుచులను అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ పూర్తి చేసి సివిల్స్ కు, ఇతర ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు తన సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు లు సురేష్ మాట్లాడుతూ సజ్జాపూర్, మాచిరెడ్డిపల్లి, పీచర్యాగడి తండా ఎ, బి గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయడంతో పాటు పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు ప్లేట్లను, గ్లాసు లను అందజేయడం, విద్యార్థులను ఉన్నత విద్య కోసం ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరుగుతుందని, విద్యాఅభివృద్ధిపరంగా సేవలందిస్తున్న ప్రసాద్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. కోహిర్ మండల విద్యాధికారి శ్రీజాకిర్ హుస్సేన్, మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మంచి ప్రోత్సాహంగా ఉంటుందని మండలంలో మరికొన్ని స్కూళ్ళకి అంద జేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వీరారెడ్డి, సజ్జపూర్ మాజీ సర్పంచ్ అదవి రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ హేమలత, పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ కృష్ణ, యువ నాయకులు వినోద్, పాఠశాల బృందం పాల్గొన్నారు.

## స్పైస్ వి' రెస్టారెంట్ ని ప్రారంభించిన మైనంపల్లి హనుమంత్ రావు



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 14 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ లోని పంచశీల కాలనీ రోడ్ నెంబర్ 2 లో 'స్పైస్ వి' రెస్టారెంట్ ని కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి ఇంచార్జ్ మైనంపల్లి హనుమంత్ రావు,133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ప్రారంభించారు. స్పైస్ వి సంస్థ యజమాని శ్రీధర్, గిరిధర్మాట్లాడుతూ.ఇటాలియన్,తందూరి,టర్కిష్,చైనీస్,కాంటినెంటల్ అనేక రకాల వంటకాలు క్యాటరింగ్ మా ప్రత్యేకత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్

## భారత రాజ్యాంగాన్ని చించి వాడిని ఉరితీయాలి



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 14 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : మహారాష్ట్రలోని పర్భాని లో ఓ వ్యక్తి మారాట వర్గానికి చెందిన బీజేపీ నాయకుడు సోపాన్ దత్తారావు పవార్ (45) భారత రాజ్యాంగా నిర్మాతడాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు భారత రాజ్యాంగాన్ని చించి వేయడాన్ని అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ.గద్దర్ అభిమానుల సంఘం,తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘం,జజ్జనక కళా మండలి,తీవ్రంగా ఖండిస్తున్నారు.అనేక సంఘాలుమండిపడ్డాయి,ఈ దుశ్చర్యకు పాల్పడడం సిగ్గుచేటని,అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్ మండిపడ్డారు. నిందితుడిని ఊరి తీ యాలంటూ అనేక దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు,తీవ్రమ వ్వడంతో ఉద్రిక్తత నేలకొంది. పరిస్థితుల్ని అదుపు చేయడానికి పోలీసులు టీయర్ గ్యాస్ ప్రయోగించారు.భారత రాజ్యాంగం చించి వేసి అవమానించిన అనువాదంతో నిండి ఉన్న బీజేపీ నాయకుడు,వీడు హాస్పటల్ లో ఉంటే మనదళిత వీరులు వెళ్లి,మెడలు వంచి సాష్టంగా పధాభివందనాలు చేయించి, క్షమాపణలు చేపించారు.

## తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి..




**–కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్..**

**వేములవాడ, డిసెంబర్ 14 (మన వార్త ప్రతినిధి నందు రావు):** తల్లిదండ్రుల కలలను విద్యార్థులు సాకారం చేయాలని ,అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలోని టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ లో శనివారం చేపట్టిన కామన్ డైట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలోని కిచెన్, స్టోర్ రూం, తరగతి గదులు పరిశీలించారు. కిచెన్, స్టోర్ రూంలోని ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి. అలాగే నూతన డైట్ మెనూ ప్రారంభించి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులకు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్ సీడీఓ విజయ లక్ష్మి, గురుకుల కో ఆర్డినేటర్ థెరిసా, తహసిల్దార్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## జగద్గురువులు శ్రీ భారతి తీర్థ మహాస్వామి గురు పాదకా పూజ



**గంభీరావుపేట డిసెంబర్ 14 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో స్వర్ణ భారతి మహోత్సవాల్లో భాగంగా జగద్గురువులు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి గురుపాదుకా పూజా విజయవంతం చేయాలని హరిహర దేవాలయ ఏ పండితుల పండితులు వ్యాసోజుల రామ శర్మ వ్యాసోజుల రాధాకృష్ణ శర్మ లు పిలుపునిచ్చారు గురుపాదుకాపూజ పురస్కరించుకొని శనివారం ,గంభీరావుపేట మండలం ,లింగన్నపేట గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ,ఆదివారం సాయంత్రం జరిగే గురుపాదుకపూజ లో ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని,విజయవంతం చేయాలని కోరారు.

# మంచి విద్య తోటే పిల్లల భవిష్యత్తు...



**– ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి..**

**మహబూబ్ నగర్. డిసెంబర్14. మన వార్త ప్రతినిధి :** మంచి విద్య తోటే పిల్లల భవిష్యత్తు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాల లో శనివారం నాడు నూతన డైట్ మెనూ ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఒకే రకమైన మెనూ ఉండేదని, కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా అయిన తరువాత 40% అధికంగా డైట్ చార్జీలు పెంచడం జరిగిందని ఆయన తెలిపారు. గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను నిర్లక్ష్యం చేశారని ఆయన మండిపడ్డారు.ప్రధానంగా పిల్లల భవిష్యత్తు కోసం ఏఏ కార్యక్రమాలు చేయాలో నిర్ణయించుకొని, ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, మండల అధికారులు సైతం ఈరోజు శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. పిల్లల భవిష్యత్తు కోసం మన జిల్లా లోనే ఇంజనీరింగ్, మెడికల్, వెటర్నరీ, లా కళాశాల లు పెంచడం జరిగిందని, తల్లిదండ్రుల మీద భారం పడకుండా మా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, రాజకీయాలకు అతీతంగా ప్రతి పాఠశాలలో కళాశాలలో అభివృద్ధి చేస్తున్నామని ఆయన ఉద్ఘాటించారు. తల్లిదండ్రులకు పిల్లల భవిష్యత్తు కంటే ముఖ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం విద్యా వ్యవస్థ లో మంచి మార్పులకు శ్రీకారం చుట్టుతుందని, అందులో భాగంగానే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, మంచి ఆహారం అందించడం, ఉపాధ్యాయుల కొరత లేకుండా 11 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం చేశామని , చదువుతో పాటుగా విద్యార్థుల్లో దాగిన నైపుణ్యాలను వెలికి తీసేందుకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్, స్కూల్స్ లను మేము అధికారులు సందర్శించి వసతులు ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.మీ తల్లిదండ్రులు ఎంతో శ్రమకోర్చి మిమ్మల్ని ఇక్కడ చదివిస్తున్నారని, వారి శ్రమ త్యాగం వృధా కాకుండా మీరు మంచి స్థాయిలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వాణిశ్రీ, మహబూబ్ నగర్ గ్రామీణ తహసీల్దార్ సుందర్ రాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, , రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, సిఐ అప్పయ్య, కౌన్సిలర్ ఖాజా పాషా, శ్రీనివాస్ యాదవ్ మరియు విద్యార్థులు, తల్లితండ్రులు , అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## భాస్కర్ దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికినివాళులర్పించిన డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్



**–బత్తుల వీరయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 14 (మనవార్త ప్రతినిధి)**

కొత్తగూడెం రామవరం ప్రాంత మొదటి తెలంగాణ ఉద్యమకారుడు మోరే భాస్కర్ సంతాప సభలు పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించిన కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా గారు పాల్వంచ పట్టణ అధ్యక్షుడు రాజు గౌడ్ చుంచుపల్లి కో ఆప్షన్ నెంబర్ ఆరిఫ్ ఖాన్ లక్ష్మీదేవి పల్లి మండలం కోఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్రావు ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ పిల్లి జ్ఞాని తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న శ్రీమతి మితాలి మధుస్మిత ఐ ఆర్ ఎస్..



**–ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ ఆంధ్ర తెలంగాణ రిజియన్...**

**వేములవాడ, డిసెంబర్ 14 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు, ఆలయ పర్యవేక్షకులు బి తిరుపతిరావు కమిషనర్ కు శేష వస్త్రం అందించి లడ్డు ప్రసాదం ఇచ్చారు.వీరి వెంట ప్రోటోకాల్ ఏ ఈ ఓ అశోక్ ఉన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..



**–దూమల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ...**

**వేములవాడ, డిసెంబర్ 14 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రతి హాస్టల్లో ఒకే రకమైన భోజనం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని, కాస్మోటిక్ చార్జీలను 16 సంవత్సరాల తర్వాత 200 శాతం పెంచిందన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుదన్నారు.విద్యార్థిని విద్యార్థులు చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధనకు నిరంతరం కష్టపడాలని సూచించారు.కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అందరూ తమ లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు.విద్యార్థులు ఒత్తిడి నుండి దూరం కావడానికి యోగ మెడిటేషన్ వంటివి అలవర్చుకోవాలి, విద్యార్థి దశలో సోషల్ మీడియా, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, వాటి వలన జీవితాలు నాశనం అవుతాయన్నారు.అనంతరం పాఠశాలలోని విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో కలిసి ఎస్పీ భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృదం, ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బోర్నపల్లి గురుకుల బాలుర పాఠశాలలో డైట్ మెనూ ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్..




**సైదాపూర్ డిసెంబర్:-14(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** హాస్టళ్లలోని విద్యార్థులకు అందించే డైట్ చార్జీల పెంపు, కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమం ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో చదువుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు బలమైన ఆహారం అందించడమే ప్రభుత్వం లక్ష్యం అని, ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని తెలిపారు . అనంతరం గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి దొంత సుధాకర్ భోజనం చేశారు.ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రాణి, హుజురాబాద్ ఆర్.డి.ఓ రమేష్ బాబు పాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు, విద్యార్థ్ లు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజీయే రాజమార్గం కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుంది



**–వేములవాడ జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతిర్మయి..**

**వేములవాడ డిసెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** రాజీపడు కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని, రాజీయే రాజమార్గమని వేములవాడ జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతిర్మయి అన్నారు. శనివారం వేములవాడ కోర్టులో ఏర్పాటు చేసిన జాతీయ మెగా లోక్ అదాలతో పాల్గొని రాజీపడు కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏళ్ల తరబడి వివిధ కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్న కక్షిదారులు లోక్ అదాలత్ ను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ రాజీపడదగిన అన్ని క్రిమినల్ సివిల్ కేసులు, బ్యాంకు కేసులు, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులను లోక్ అదాలత్ లో సామరస్య పూర్వకంగా కసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిపి పుప్పాల భాను కృష్ణ, లోక్ అదాలత్ మెంబర్స్ నాగుల సత్యనారాయణ, నక్క దివాకర్ న్యాయవాదులు పిట్టల మనోహర్,గొంటి శంకర్, బొడ్డు ప్రశాంత్ కుమార్, బొడ్డు గంగరాజు, నర్సింగరావు,బొజ్జ నరేష్ ,నాగేంద్రబాబు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## స్టాఫ్ సెలక్షన్ కమిషన్ లో ఉద్యోగం సాధించిన యువ ఫౌండేషన్ అభ్యర్థులు



**వేములవాడ డిసెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కి చెందిన యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది ఇద్దరు యువకులు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జనరల్ డ్యూటీ విభాగం లో ఉద్యోగాలు సాధించారు అని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ తెలిపారు.వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామానికి చెందిన అరవింద్ ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ , కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన రాకేష్ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ విభాగాలలో ఇటీవల జరిగిన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్ష లో అర్హత సాధించి ఉద్యోగాలు పొందారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ గత ఆరు నెలలు గా యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది యువకులు ఉద్యోగాలు సాధించారు అని యువకులు సమయం వృధా చేయకుండా చెడు వ్యాసనాలకు అలవాటు పడకుండా ఉన్నత లక్ష్యం పెట్టుకొని దాని కోసం ప్రయత్నం చేసి విజయం సాదించాలి అని కోరారు. అభ్యర్థులు మాట్లాడుతూ దేశం కోసం తమ వంతు బాధ్యత ని నిర్వహిస్తాం అని మాకు అన్ని విధాలుగా సహకారం అందించిన కానిస్టేబుల్ రాజశేఖర్ సార్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు.ఈ సందర్బంగా కానిస్టేబుల్ రాజశేఖర్ ని మరియు ఉద్యోగం సాధించిన యువకులను వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ అభినందించారు.

## ఏమి ఇచ్చి రుణం తీర్చుకొను కామ్రేడ్స్ వీరేనా కుటుంబం

**–అల్లం నారాయణ..**



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 14 మనవార్త జిల్లా ప్రతినిధి అంతోని** : బొమ్మ అమరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా అల్లం నారాయణ జన్మదిన వేడుకలు. హైదరాబాద్ మేడ్చల్ జిల్లా.తెలంగాణ యూనియన్ అఫ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జన్మదిన వేడుకలు.అంగరంగ వైభవంగా కన్నుల పండుగల నిర్వహించారు. హైదరాబాద్ లోని గెస్ట్ హౌస్ లో నిర్వహించి జన్మదిన వే డుకలో తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం గౌరవ అధ్యక్షులు ఆందోల్ మాజీ శాసనసభ్యులు, చంటి క్రాంతి కిరణ్, మాజీ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శేఖర్ సాగర్ ల ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించి సన్మానం చేశారు.. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ. తనకు ప్రేమతో జన్మదిన వేడుకలు నిర్వహించిన జర్నలిస్టులందరిని అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా భావోద్వేకంగ ఏమి ఇచ్చి మీ రుణం తీర్చుకొను కామ్రేడ్స్, మీరే నా కుటుంబం అంటూ జర్నలిస్టులను ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ ఆయన ప్రసంగించారు. జర్నలిస్ట్ అంతా నా కుటుంబం మీ సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అల్లం నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ,యోగి, రంగారెడ్డి జిల్లా నాయకులు విట్టల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా జర్నలిస్టు నేతలు, వెంకన్న, మురళీ యాదవ్, కిరణ్ కుమార్ ఎం నరేష్, డి శ్రీనివాస్, రాజు,కృష్ణా,రాము, పరశు రాములు,నాగేంద్రబాబు, రెహమాన్, శంకర్, కిషోర్, లక్ష్మారెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం



**ఇల్లంతకుంట డిసెంబర్: 14 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజన సౌకర్యాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారని,అదేవిధంగా అన్ని హాస్టల్లో 40 శాతం మెస్ చార్జీలతో,పాటుగా కాస్మోటిక్ చార్జీలను పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు.ఇల్లంతకుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐ రెడ్డి చైతన్య-మహేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐ రెడ్డి చైతన్య-మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ స్థానిక తహశీల్దార్ ఎండి ఫారూఖ్,ఆధ్వర్యంలో సందర్శించారు.చైర్మన్ ఐ రెడ్డి చైతన్య-మహేందర్ రెడ్డి,మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి పెద్దపీట వేస్తుందని,అదేవిధంగా హాస్టల్లో ఏ విద్యార్థిని కూడా ఇబ్బంది కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని,ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు ఎలాంటి వాస్తవం లేదన్నారు.విద్యార్థులు లక్ష సాధన తో చదివి ముందుకెళ్లాలని సూచించారు.ప్రభుత్వం విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలిగించేందుకు చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తుందని గుర్తు చేశారు.అనంతరం విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి యొక్క సమస్యలను,తెలుసుకొని భోజనం ఏర్పాట్ల పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి,ఆర్ ఐ షఫీ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు డైరెక్టర్లు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 14 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం పరిధిలో బాలాజీ ఎంక్లేవ్ కాలనీ సభ్యులు. మరియు మౌలాలి డివిజన్ ఆర్. కె . హెచ్. కాలనీ వాసులు.మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతిపాదనలు పంపిస్తామని. వచ్చే బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఇదివరకే అధికారులను కోరామని త్వరలోనే అన్ని అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని అన్నారు.

## డబల్ వే బిల్లులతో లారీలతో టిప్పర్లతో డబల్ గేమ్ ఆడుతున్న ఆక్రమ ఇసుక రవాణా చేసే వ్యక్తులు




**డిసెంబర్ 14 మన వార్త ప్రతినిధి**
అక్రమ ఇసుక తరలిస్తే చర్యలు తప్పవంటున్న కల్వకుర్తి సీఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి.కల్వకుర్తి పట్టణంలో అక్రమ ఇసుక రవాణా చేసే కొందరు వ్యక్తులు కల్వకుర్తి పట్టణంలో గుట్టుచప్పుడు కాకుండా రెండు మూడు నెలల నుంచి రాత్రి 11 గంటల ప్రాంతం నుండి ఉదయం 6 గంటల వరకు లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు.ఈ దొంగ రవాణాకు కాలేశ్వరం వే బిల్లులు అడ్డం పెట్టుకుని దర్జాగా దొంగ రవాణా చేస్తున్నారు.ఈరోజు సుమారు ఉదయం6:30ల కు అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది అని సమాచారం తెలిసిన వెంబడే విలేకరులు అక్కడికి వెళ్ళగా అక్రమ ఇసుక చేసే వ్యక్తి టీ.ఎస్.07 యూ.కే.6839 లారీలో ఇంద్రానగర్ కాలనీ రోడ్ నెంబర్ 4 కోటయ్య అనే వ్యక్తి ఇంటికి అక్రమ ఇసుక రవాణా చేయడం జరిగింది.లారీ డ్రైవర్ అక్రమ రవాణాకు ఒక వేబిల్ రిపోర్టర్లకు చూపించడం జరిగింది. తర్వాత అక్రమ ఇసుక రవాణా చేసే వ్యక్తి వచ్చి ఇంకో వేబిల్ తెచ్చి రిపోర్టర్లకు చూయించడం జరిగింది.ఇలా దొంగ వే బిల్లుల తో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ లారీలల్లో టిప్పర్లల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణాకు రెండు వే బిల్లులు పెట్టి విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. ఇట్టి సమాచారం స్థానిక సి.ఐ. నాగార్జున కి తెలియజేయగా వెంటనే స్పందించిన ఆయన 100 డయల్ పోలీసులను పంపించడం జరిగింది. వెంటనే లారీని కల్వకుర్తి పోలీస్ స్టేషన్ కి తరలించారు. సీఐ నాగార్జున మాట్లాడుతూ రెండు వే బిల్లు పెట్టుకొని అక్రమ ఇసుక రవాణా చేసే లారీపై కేసు నమోదు చేస్తామని విలేకరులకు తెలియజేశారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే తమ దృష్టికి తేవాలని వారు ఎంతటి వారైనాచట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. కల్వకుర్తి ప్రజలు మాట్లాడుతూ ఇసుక దొరకక నానా ఇబ్బందులు పడుతుంటే డబ్బున్న వారికి మాత్రం క్షణాల్లో ఇసుక దొరుకుతుందని జిల్లా కలెక్టర్ ఈ విషయంలో స్పందించి నిరుపేద ప్రజలకు ఇసుక దొరికే విధంగా చూడాలని వారు కోరారు. రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా చేసే వ్యక్తులు ఇసుక ఒక్క టన్ను దగ్గర 2000 నుండి 2200 రూపాయలు వసూలు చేస్తు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ లక్షలు సంపాదిస్తున్నరని అక్రమ ఇసుక రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలనిఇప్పటికైనా సంబంధిత మైనింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండకుండా ఈ అక్రమ ఇసుకను అరికట్టాలని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు, కొరుతున్నారు.

## విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం చాలా ప్రత్యేకంగా చూస్తుంది



**–ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా..**
**ఏటూరునాగారం డిసెంబర్ 14 మనవార్త**
విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం చాలా ప్రత్యేకంగా చూస్తుందని ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా అన్నాను.ఏటూరునాగార%శీ% మండలంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలుర చల్పాక, మంగపేట మండలంలో చుంచుపల్లి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను శనివారం ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా శనివారం సందర్శించి తెలంగాణలోని అన్ని విద్యాసంస్థల్లో కామన్ డైట్ మెనూ ప్రారంభించడాన్ని పరిశీలించారు. వంటగది, భోజన ప్రాంతం మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యాసంస్థల్లో కామన్ డైట్ మెనూ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడాన్ని గమనించారు.తల్లిదండ్రులతో సంభాషించి, ప్రభుత్వ కార్యక్రమాలపై ఈ క్రింది విధంగా వివరించారు. ఈ కార్యక్రమాలను పరిశీలించడానికి తరచుగా సంస్థలను సందర్శించాలని అభ్యర్థించారు. 8 సంవత్సరాల తర్వాత ప్రస్తుతం ఉన్న రేటు నుండి 40 శాతం ఆహార ఛార్జీల పెంపుదల,16 సంవత్సరాల తర్వాత 200 శాతం కంటే ఎక్కువ పెరిగిన కాస్మెటిక్ ఛార్జీలు, అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలతో పాటు విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం చాలా ప్రత్యేకంగా ఉంటుందన్నారు.యువ భారత ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాన్ని ఏర్పాటు చేయడం వంటి నవల కార్యక్రమాలు విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా, అదనపు పాఠ్యాంశ మౌలిక సదుపాయాలను అందించడంలో నిబద్ధతను చూపుతాయన్నారు. నిల్వ లేఅవుట్ యొక్క ప్రామాణీకరణ, వంటగది నేల నిర్వహణ భోజన ప్రాంత నిర్వహణతో పాటు సేకరణ, పంపిణీ, ఆహార వడ్డించే పద్ధతులు ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారిస్తాయనీ, ఆహారం కలుషితం కాకుండా, ఆహార విషం యొక్క అవకాశాలను తొలగిస్తాయనీ, ఈ విధంగా వాగ్దానం చేయబడిన ప్రమాణాలు వ్యవస్థలో నిక్షిప్తమై ఉన్నాయని నిర్ధారించడానికి ఐటిడిఏ నుండి అధికారులను నామినేట్ చేయడం ద్వారా సంస్థలను తనిఖీ చేయడానికి నిరంతర శిక్షణ, పర్యవేక్షణ ప్రణాళిక చేయబడిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టాటిస్టికల్ ఆఫీసర్, అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం రాజ్ కుమార్, జిసిఎంఓ, పిఎంఆర్సి పి సుగుణ, సంబంధిత హెడ్ మాస్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, సిబ్బంది ప్రాజెక్ట్ ఆఫీసర్, వెంట ఉన్నారు.

## ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**– వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...**





**హసన్ పర్తి డిసెంబర్14(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు అన్నారు.శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హసన్పర్తి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇల్లు పథకం ప్రకటించిన నేపథ్యంలో ఇందిరమ్మ నమూనా ఇల్లు నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముగ్గు పోసి పనులను ప్రారంభించారు.అనంతరం హసన్పర్తి మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సుమారు 15 లక్షల 1740 రూపాయల విలువ గల చెక్కులను హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిరుపేదలకు, పక్కా ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టిస్తామని మాట ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు.దశలవారీగా నిరుపేదలందరికీ ఇల్లు ఇచ్చే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గానికి 24,467 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో దళితుల శాతం ఎక్కువ కాబట్టి అదనంగా 1500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని ముఖ్యమంత్రి కి విన్నవించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో విలీన గ్రామాలు కూడా ఉండడంతో అదనంగా ఇళ్లను కేటాయించాలని కోరినట్లు చెప్పారు. వర్ధన్నపేట నియోకవర్గంలో హసన్ పర్తి మండలం కీలకమైనదని, ఈ మండలంలో అనేక విద్యాసంస్థలు ఉన్నాయన్నారు. హసన్పర్తి నుండి అనంతసాగర్ శివారు వరకు ప్రధాన రహదారిపై డివైడర్లు, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గానికి సంబంధించి 24, 467 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి యాప్ ను ప్రారంభించారని, వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సర్వే చేసి సంబంధిత యాప్ లో సర్వేయర్లు నమోదు చేస్తున్నారన్నారు. ఈనెల 30వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ అవగాహన కల్పించాలన్నారు. సర్వేకు సంబంధించి గ్రామాల్లో వార్డుల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ఎలా ఉంటుంది అనేది చూపించేందుకే మోడల్ హౌస్ ను నిర్మిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పౌష్టికాహారం ఉన్నత విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**–విద్యార్థినీ, విద్యార్థులు పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్...**
**ములుగు డిసెంబర్ 14 మనవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్య అందించడమే కాకుండా ప్రతి విద్యార్థికి నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని ఉద్దేశంతో 40 శాతం డైట్ చార్జీలను పెంచిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో డైట్ చార్జీలను పెంచగా పెరిగిన చార్జీలతో అందిస్తున్న పౌష్టిక ఆహార కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డైరెక్టర్ టి సి ఆర్ అండ్ టి ఐ సముజ్వల, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.గత కొద్ది రోజుల క్రితం విద్యా కమిషన్ సభ్యులు జిల్లాలోని ఆరు ఆశ్రమ పాఠశాలలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ రవిచందర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా గతంలోని పాలకులు డైట్ చార్జీలను పెంచకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందలేకపోయిందని, నేడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 40 శాతం డైట్ చార్జింగ్ పెంచారని అన్నారు.డైట్ చార్జ్ పెంచడమే కాకుండా 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలను పెంచారని హర్షం వ్యక్తం చేశారు.ప్రతి విద్యార్థి కడుపునిండా తిండి తిని ఉన్నత చదువులు చదవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చే జారీ చేయబడిన హాండ్ బుక్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అనందరిని ఆకట్టుకున్నాయి.కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ విద్యార్థులతొ కలిసి మధ్యాహ్నం భోజనము చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిడి పోచ డి ఈ ఓ పాణిని,డిడ బ్ల్యు ఓ శిరీష,ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కామన్ డైట్ మెనూ ను ప్రారంభించిన లక్షెట్టిపేట తాసిల్దార్ దిలీప్ కుమార్



**లక్షెట్టిపేట, డిసెంబర్ 14,( మన వార్త రిపోర్టర్ మధు చారి)**మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని లక్షెట్టిపేట తాసిల్దార్ దిలీప్ కుమార్ ప్రారంభించారు దీనితోపాటు ఎస్ఓపి బుక్లెట్ ని కూడా అందించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు గాను మరియు కామన్ డైట్ మెనూ గురించి వివరణ ఇవ్వడం జరిగింది వీటన్నిటిని వినియోగించుకొని విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సందేశాన్ని ఇచ్చారు ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులతో హాస్టల్ వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు విద్యార్థినిలు ఆటపాటలతో సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ డైట్ చార్జెస్ పెరగడం వలన కామన్ డైట్ మెనూ వల్ల విద్యార్థులకు ఎక్కువ మోతాదులో పోషకాలతో కూడుకున్న ఆహారం అందించవచ్చు అని వారు తెలియజేశారు ఉన్నత అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సహా పంక్తి భోజనాలు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినీల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పోలీసు సబ్ డివిజన్ ను సందర్శించిన ఎస్పీ రూపేష్

**–పోలీసుల పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ...**



**జహీరాబాద్, డిసెంబర్ 14 (మన వార్తా)**: సంగారెడ్డి జిల్లా ఎస్పీ సిహెచ్ రూపేష్ వార్షిక తనిఖీ లో భాగంగా శుక్రవారం జహీరాబాద్ పోలీసు సబ్ డివిజన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పోలీసులు చేపట్టిన ఇంటిగ్రేటెడ్ సీసీ కెమెరాల ఏర్పాటుతో పట్టణం సేఫ్ అండ్ సెక్యూరిటీ జోన్ లో చేరనుందని ఎస్పీ సీహెచ్ రూపేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చేందున్న తరుణంలో, ఇతర ప్రాంతాల నుండి ఉపాధి కొరకు నిరుద్యోగులు వస్తుంటారని, అందులో భాగంగా పట్టణంలో జనాభా పెరుగుతుందని, పోలీసుల మెరుగైన పనితీరు కొరకు జహీరాబాద్ కు ఎక్కువ మంది పోలీసు సిబ్బందిని కేటాయించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. రెండు టాస్క్ ఫోర్స్ మొబైల్స్ వాహనాలను కూడా కేటాయించామన్నారు. జాతీయ రహదారి పట్టణం గుండా ఉన్నందున, మత్తు పదార్థాల రవాణా అరికట్టేందుకు పోలీసు అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. మత్తు పదార్థాల తరలింపు దారులపై సీట్లు తెరిచి, పీడీ యాక్టు పెట్టడం జరిగిందన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రజలు సహకరించాలని సూచించారు. చిరు వ్యాపారులు ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో సహకరించాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ సీసీ కెమెరాల ఏర్పాటులో డీఎస్పీ, సిఐ, ఎస్ఐ లను ఎస్పీ అభినందించారు. జహీరాబాద్ సబ్ డివిజన్, రూరల్ అండ్ టౌన్ సర్కిల్, పోలీస్ స్టేషన్లో పోలీసులు, అధికారుల పనితీరు సంతృప్తికరంగా ఉందని, రికార్డులు సక్రమంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ లు శివలింగం, జక్కుల హనుమంతు, ఎస్ఐ కాశీనాథ్, రాజేందర్ రెడ్డి, సీహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భాను ఏజెన్సీ ఆధ్వర్యంలో డాక్టర్ ఫిక్స్ ఇట్ లిక్విడ్ గురించి అవగాహన సదస్సు



**వేములవాడ డిసెంబర్ 14 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలోని శనివారం రోజున భాను ఏజెన్సీ ఆధ్వర్యంలో డాక్టర్ పిక్సెట్ లిక్విడ్ గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవగాహన సదస్సు బిల్డింగ్ కాంట్రాక్టర్ మరియు సుతారి కార్మికులు దాదాపుగా 40 నుండి 50 మంది వరకు అవగాహన సదస్సు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి సేల్స్ డెవలప్మెంట్ చంద్రశేఖర్ ఈ లిక్విడ్ ఎలా ఉపయోగపడుతుందో వచ్చిన వారికి అవగాహన సదస్సు ద్వారా తెలియజేశారు.

## నాణ్యమైన భోజనం కోసమే మెస్ ఛార్జిల పెంపు

**–మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు...**



**లక్షెట్టిపేట డిసెంబర్ 14 (మన వార్త రిపోర్టర్ మధు చారి )**విద్యారంగం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కాంగ్రెస్ సర్కార్ మెస్ ఛార్జిలను పెంచిందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం పట్టణంలోని గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీల పపెంచిన సందర్భంగా విద్యార్థులతో కలిసి వారు సంబరాలు చేసుకున్నారు. అనంతరం నూతన కామన్ మెను చాట్ ను ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, ప్రజావసరాలను గుర్తించి పలు పథకాలు తీసుకు వస్తుందన్నారు. హాస్టల్లలో చదువుకునే విద్యార్థులు చాలీ చాలని మెస్ చార్జీలతో పౌష్టికాహారం సరిగా అందక అనారోగ్యాల బారిన పడుతున్నారని ప్రభుత్వం మెస్ చార్జీలను నలబై శాతం పెంచిందన్నారు. విద్యార్థులకు కావల్సిన ప్రత్యేక మెనును కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. పెంచిన మెనును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్, సంజీవరెడ్డి మరియు ప్రిన్సిపాల్ కళ్యాణి మరియు అర్జీపిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పూర్ణచంద్రరావు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ప్రేమ్ చంద్, వైస్ చైర్మెన్ ఆరిఫ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్, కౌన్సిలర్లు రాందేని సత్తమ్మ, సురేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు అంకతి శ్రీనివాస్, బోడ రాజు, అమీర్, శ్రీధర్, నవాబు ఖాన్, అధికారులు, విద్యార్థులు, వారి తల్లి తండ్రులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణమైన విద్య, పౌష్టిక భోజన సదుపాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్దేశ్యం



**–ఉన్నత ప్రమాణాలతో కార్పొరేట్ స్థాయి విద్య భోధన అందిస్తున్నాం..**
**–ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**

**హనుమకొండ జిల్లా డిసెంబర్14(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్)**:ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య బోధన, నాణ్యతపరమైన భోజన సదుపాయాలను ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేత్రుత్వంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగాహౌహౌకాజీపేట 63వ డివిజన్ బిసి బాలుర వసతి గృహం మరియు హంటర్ రోడ్డులోని మైనారిటీ బాలికల వసతి గృహలలో రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలలో పెంచిన 40% ఛార్జిలను అమలును ప్రారంభించారు.ఎమ్మెల్యే ఆశ్రమ పాఠశాలను తనిఖీలు చేశారు,భోజన శాల, తరగతి గదులను పరిశీలించారు.అన్ని వసతి గృహాలు మరియు గురుకుల విద్య సంస్థలలో ని విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలను అలాగే పేద సామాజిక ఆర్థిక నేపథ్యాల విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా ప్రత్యేక దృష్టిని సారించిందాన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళికను ఏర్పాటు చేయడం మరియు డైట్ తయారీ మరియు సర్వింగ్ మెథడాలజీ యొక్క ప్రమాణీకరణ చేపట్టి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మారుమూల వసతి గృహాలు మరియు గురుకుల విద్య సంస్థలలో ని విద్యార్థిని విద్యార్థులకు పోషకమైన ఇంకా రుచికరమైన ఆహారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది ఈ విధమైన నిబద్ధత భారతదేశంలోనే మొదటిది మరియు ప్రపంచంలోని ఏ దేశంలోనూ ఈ విధమైన కార్యాచరణ చేపట్టడం జరగలేదని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.స్టోర్జ్ లేఅవుట్ కిచెన్ ఫ్లోర్ మేనేజ్ మెంట్ ప్రొవిజన్ ప్రొక్యూర్మెంట్ మరియు డిస్ట్రిబ్యూషన్తో పాటు డైనింగ్ ఏరియా మేనేజ్మెంట్ మరియు ఫుడ్ సర్వింగ్ ప్రాక్టీస్ ల ప్రమాణీకరణ వంటివి ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారిస్తుంది ఆహారంలో ఎలాంటి కలుషితం కాకుండా మరియు ఫుడ్ పాయిజనింగ్ వంటివి జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది.తదుపరి నెలల్లో ప్రణాళికాబద్ధమైన నిరంతర శిక్షణ మరియు పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు.అనంతరం మైనారిటీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమాలలో స్థానిక కార్పొరేటర్ ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించినఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ



**డిసెంబర్ 14 మన వార్త ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన సిహెచ్ ప్రభావతి కు సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 24,500/– రూపాయల చెక్కులను అందించారు.ఈ సందర్భంగా యాటగీత మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో పేద ప్రజల ఆరోగ్యాల బాగుకోసం ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎం అంజయ్య గుప్తా ,సి వెంకట్ రెడ్డి ,ఎండి అజీమ్ ,మాజీ ఎంపీటీసీ లు టి వెంకటయ్య ముదిరాజ్, ఎం అంబాజీ, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఏ వెంకటరెడ్డి ,పి అశోక్ బాబు, కాకి కృష్ణ ,ఎం ఏ అజీజ్,, కృష్ణారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# ఒక గమ్యాన్ని ముందు పెట్టుకొని చదవాలి



**లక్షెట్టిపేట డిసెంబర్ 14 (మన వార్త రిపోర్టర్ మధు చారి )** విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని శ్రద్ధగా చదివినట్లయితే ఎంతటి గమ్యాన్నైనా చేరవచ్చునని వికాస్ మీనా( ఐఎఫ్ఎస్) సూచించారు. శనివారం మహాత్మ జ్యోతిబాపూలే బాలుర కళాశాల పాఠశాలలో 40% పెంచిన డైట్ చార్జీల మెనూ ఆయన ప్రారంభించారు. ముందుగా తరగతి గదులతో పాటు, టాయిలెట్లు, వంట గదిని పూర్తిస్థాయిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసినవిద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉన్నప్పుడే పరిపూర్ణంగా చదువుతాడని లక్ష్యంతోనే డైట్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. ఒక గమ్యాన్ని ముందు పెట్టుకొని చదివినట్లయితే ఎంతటి తీరాన్నైనా చేరవచ్చును అన్నారు. నేను కూడా సామాన్య కుటుంబం నుండి వచ్చినవాడనేని చాలా కష్టపడి చదువుకొని తన లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇంత మంచి ఉపాధ్యాయ సిబ్బందిని మీకు అందించి విద్యను బోధిస్తే మీరంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం డైట్ చార్జీలను 40% పెంచి మరింత పౌష్టికర భోజనం అందిస్తుందని తెలిపారు. క్రమశిక్షణతో చదివినట్లయితే సాధ్యం కానిది ఏది ఉండదన్నారు. మీపై మీ తల్లిదండ్రులు ఎంతో నమ్మకం పెట్టుకుంటారని వారి నమ్మకాన్ని పంపి చేయకుండా చదివినట్లయితే వారి కల కూడా సాకారం అవుతుందన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులు సెలవులు ఇంటికి వచ్చినప్పుడు వారికి తగు సలహాలు ఇస్తూ చదువుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంపై పూర్తిగా శ్రద్ధ వహించిన తర్వాతనే చదువుపై దృష్టి సారించాలన్నారు. అన్నం తినేటప్పుడు కచ్చితంగా చేతులు కడుక్కోవాలని లేనిపక్షంలో క్రిమి కీటకాలు చేరడంతో కడుపులోకి బ్యాక్టీరియా వెళ్లడం జరుగుతుందన్నారు. అనంతరం రోగాల బారిన పడే అవకాశం ఉందని సూచించారు. ఆరోగ్యంగా ఉండడం కోసమే నాణ్యమైన భోజనాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు.ఏమన్నా ప్రశ్నలు అడగాలని ఉంటే అడగండి నేను జవాబు చెప్తాను అని అనడంతో విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు నవ్వుతూ సమాధానం చెప్పారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహా పంక్తి భోజనం చేశారు. ముందుగాఉపాధ్యాయులు విద్యార్థులు ఆయన కు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కన్నడ రాజశేఖర్, ప్రిన్సిపాల్ రోనాల్డ్ కిరణ్, ఏటీపీ సాగర్ తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మోరె భాస్కర్ కు నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 14 (మన వార్తా ప్రతినిధి)**

మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు దళిత జాతి ముద్దుబిడ్డ టిఆర్ఎస్ నాయకులు మోరే భాస్కర్ ని కార్స్ అయిన తెలంగాణ వాది మరణించడం చాలా బాధాకరమని ఆయన కుటుంబానికి భగవంతుడు అన్ని విధాల సహకరిస్తాడని వారి కుటుంబానికి తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ అండగా ఉంటుందని టి జె ఎం యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురి మెల్ల శంకర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొప్పుల రమేష్ పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు.

## విద్యార్థుల డైట్ చార్జీల పెంపును ప్రారంభించిన గిరిధర్ రెడ్డి

**జహీరాబాద్, డిసెంబర్ 14 (మన వార్తా):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెంచిన డైట్ కాస్మోటిక్ చార్జీల కార్యక్రమాన్ని సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాల్లో భాగంగా సెట్విన్ ఛైర్మన్ జహీరాబాద్ పురపాలక సంఘం పరిది రంజోల్ లో గల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా జడ్పీ సిఇఓ జానకీ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వసతి గృహం పరిసర ప్రాంతాలను సందర్శించి, అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్తులు పాల్గొన్నారు.

## వాజేడు ఎస్సై ఆత్మహత్యకు కారణమైన యువతీ అరెస్ట్




**వాజేడు డిసెంబర్ 14 మనవార్త**

ములుగు జిల్లాలోని వాజేడు ఎస్సై రుద్రరాపు హరీష్ డిసెంబర్ 2 తేదీన ఆత్మహత్యకు చేసుకోవడానికి కారణమైన యువతీని అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పరుస్తాం అని వెంకటాపురం సీఐ బండారి కుమార్ పత్రిక పకటనలో తెలిపారు.బానోతు అనసూర్య తండ్రి అస్కర్,కులం ఎస్టీ,దుదియతండా గ్రామం, చిలుకూరు మండలం, సూర్యాపేట జిల్లా గల యువతి గత ఏడు నెలల నుండి ఎస్సై హరీష్ ను ఫోన్ లో పరిచయం చేసుకొని అతడిని పెళ్లి చేసుకుంటే జీవితం బాగుంటుందని తరచు ఫోన్ చేస్తూ హరీష్ ను ఎలాగైనా పెళ్ళికి ఒప్పించాలని తనను పెళ్లి చేసుకోకపోతే మీడియా వారికీ, పై అధికారులకు నన్ను శారీరకంగా వాడుకున్నాడని చెబుతానని బ్లాక్ మెయిల్ చేస్తూ, బెదిరిస్తూ ఒత్తిడి తేవడంతో తీవ్రమైన మనోవేదనకు లోనై మండపాక శివారులోని పెరియడో రిసార్ట్లో ఆమె ప్రేరేపించడం ద్వారా సర్వీస్ పిస్తల్ తో గద్దువ క్రింద కాల్చుకున్నాడని పూర్తి ఆధారాలతో యువతీని అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పరచడం జరుగుతుంది అని సిఐ ప్రకటనలో తెలిపారు.

# రేషన్ బియ్యం పట్టివేత కేసు నమోదు



**శాయంపేట డిసెంబర్ 14 (మన వార్త)** ప్రభుత్వం దారిద్ర రేఖకు దిగువనున్న ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సరఫరా చేసే బియ్యాన్ని కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించడానికి నిల్వ చేయగా పక్క సమాచారం మేరకు బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం. మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన నగ్రావుల అంకుష్ గ్రామ గ్రామాన తిరుగుతూ గ్రామ ప్రజల నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేయగా 5 క్వింటాళ్ల బియ్యాన్ని మైలారం గ్రామ శివారులోని వాటర్ ట్యాంక్ వద్ద నిలువ చేసుకున్నాడు. అట్టి బియ్యాన్ని ఎక్కువ ధరకు విక్రయించడానికి సిద్ధపడుతుండగా పక్కా సమాచారం మేరకు పోలీసులు దాడి చేయగా 5 క్వింటాల పిడిఎఫ్ బియ్యం లభ్యమైంది. పంచనామ చేసి బియ్యాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి, అంకుస్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామ్ నాయక్, పిసి నాగరాజు పాల్గొన్నారు.

# బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**లక్షెట్టిపేట , డిసెంబర్ 14 ( మన వార్త రిపోర్టర్ మధు చారి)** మున్సిపాలిటీ పరిధిలో జాతీయరహదారిపై ఆర్టీసీ బస్సు ఢీకొని ఇటిక్యాలకు చెందిన చుంచు లింగయ్య(62) అనే వ్యక్తి మృతిచెందాడు. మృతుడు తన టీవీఎస్ ఎక్సెల్ వాహనం పై లక్షెట్టిపేట మార్కెట్ కు వెళ్తుండగా మంచిర్యాల నుండి లక్షెట్టిపేట వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు వెనకనుండి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని భార్య చుంచు లక్ష్మీ పిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన బస్సును అదుపులోకి తీసుకొని బస్సు డ్రైవరు సంబోదు కొండయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. అని లక్షెట్టిపేట ఎస్సై పి సతీష్ తెలిపారు.

# వాణి నికేతన్ తెలుగు పండితుడికి డాక్టరేట్



**ఇల్లంతకుంట డిసెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో వాణి నికేతన్ హై స్కూల్లో తునికి తిరుపతి తెలుగు ఉపాధ్యాయునిగా బోధిస్తూ కళా రంగంపై మక్కువతో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అనేక కవితలు పాటలు కథలు ఏకపాత్రాభినయాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో నిర్వహించిన కవి సమ్మేళనలో పాల్గొని వివిధ రకాల జాతీయ అవార్డులు సొంతం చేసుకున్నారు. అద్భుతమైన తెలుగు సాహిత్య రచనలు చేస్తున్నందుకు,ఫ్రెండ్షిప్ మినిస్టర్ తెలంగాణ వారు ముస్కాన్ పేట గ్రామానికి చెందిన తునికి తిరుపతి,కి ఫ్రెండ్షిప్ మినిస్టర్ తెలంగాణ ఆర్గనైజర్,డాక్టర్ అల్లూరి విల్సన్,సినీ నటుడు డాక్టర్ చింతకుంట మాణిక్యరావు,అడ్వైజరీ బోర్డు మెంబర్ డాక్టర్ వి.పి అంజలి కుమారి,చేతుల మీదుగా నిన్న హైదరాబాదులో డాక్టర్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ డాక్టర్ అందుకున్నందుకు చాలా ఆనందంగా ఉందని నాకు అన్ని రకాలుగా సహకరించిన పెద్దలకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ కవి సమ్మేళనాలకు వెళ్ళుటకు సహకరిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీనిధి మేడమ్,కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు గెలుచుకుంటానని ఆశాభావం వ్యక్తం చేశారు ఇంతటి ఘనతన సాధించినందుకు గాను పాఠశాల యజమాన్యం ఘనంగా సత్కరించి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# డిడిఎస్ పై తిరగబడిన మహిళా సంఘాలు



**జహీరాబాద్, డిసెంబర్ 14 (మన వార్తా):** తమకు న్యాయం చేయాలని దక్కన్ డెవలప్మెంట్ సొసైటీ (డిడిఎస్) పై మహిళా సంఘాలు తిరగబడ్డాయి. డిడిఎస్ లో తాము జమ చేసుకున్న డబ్బులను తిరిగి ఇవ్వాలని, తమ భూములను తమకు ఇవ్వాలని డిడిఎస్ మహిళా సంఘాల కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. జహీరాబాద్ ఆర్ అండ్ బి లో మహిళా సంఘాలు సమావేశమై భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ తమకు న్యాయం జరిగేంత వరకు న్యాయ పోరాటం చేస్తామని అన్నారు.

# శాయంపేట ఎస్సై గా జక్కుల పరమేష్



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 14)** శాయంపేట ఎస్సైగా జక్కుల పరమేష్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఆత్మకూరు ఎస్సైగా పనిచేస్తున్న పరమేష్ బదిలీల్లో భాగంగా శాయంపేటకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ప్రమోద్ కుమార్ %జఖూ% కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయి అని తెలిపినాడు.

# వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్గా నియామకమైన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్



**శాయంపేట మన వార్తహొ(డిసెంబర్ 14)** తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్గా నియామకమైన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసిహొ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. తన నియామకానికి సహకరించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందగట్ల రవి, మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు, నాయకులు బాసాని లక్ష్మీనారాయణ, మారపల్లి పీటర్, సింగరికొండ రమేష్ గుప్తా పాల్గొన్నారు. చంద్ర ప్రకాష్ ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు. శాయంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్గా నియమించబడడంతో శనివారం ఆయన స్వగృహంలో చంద్ర ప్రకాష్ ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిహొ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, బాసాని మార్కండేయ, రంగు బాబు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్ష చేస్తున్న ధర్మసమాజ్ పార్టీకి సంపూర్ణ మద్దతు




**-బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్...**

**శాయంపేట మన వార్త (డిసెంబర్ 14)** మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పేద మధ్య తరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మరియు ఈబీసీ, ప్రజలకు విద్య,వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు, సాధనకై జరిగే రిలే నిరాహార దీక్షకు బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్)ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని అన్నారు. ముందుగా ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల అమరేందర్, ప్రధాన కార్యదర్శి మసికే మధు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ మాన్యశ్రీ కాన్షిరాం పని విధానంను ఎంచుకుందని కొనియాడారు. విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు, సాధనకై చేస్తున్న రిలే నిరాహార దీక్ష కార్యక్రమం మంచి సంకల్పంతో కూడిందని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పాలకవర్గాల స్వార్ధ పనితీరు మూలంగా తినడానికి తిండి లేక ఉండడానికి ఇల్లు లేక బ్రతకడానికి భూమి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కానీ ధర్మసమాజ్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,అగ్రవర్ణ పేదల కోసం అనునిత్యం పోరాటం చేస్తుందని, బహుజన రాజ్యాధికారం దిశగా సబ్బండ వర్గాలను మమేకం చేసుకొని ముందుకు సాగడం మంచి పరిణామం అని అన్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు మెజార్టీ ప్రజలైన దళిత, బహుజనుల సంక్షేమం కోసం ఆలోచించకుండా స్వార్థపూరితమైన విధానంతో ఓట్లు దండుకొని, నీచ పరిపాలన చేస్తున్నాయని వాపోయారు. ధర్మ సమాజ్ పార్టీ చేస్తున్న పోరాటం భావితరాలకు బంగారు భవిష్యత్తు వేసే విధంగా ఉంటుందని అన్నారు. ధర్మసమాజ్ పార్టీ చేసే ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం కు సంపూర్ణ మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అరకిల్ల దేవయ్య, బి రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల శివ, బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక సభ్యులు దామర కొండ కొమురయ్య, బిఆర్ఎస్ నాయకులు అరకిల్ల వెంకట్, మైలారం మాజి సర్పంచ్ అరకిల్ల వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కామన్ డైట్ లో ఆహారభద్రత పాటించాలి



**డిసెంబర్ 14 మన వార్త ప్రతినిధి**
మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి కడ్తాల్ గిరిజన వసతి గృహానికి 10,000/- ఆర్థిక సహాయం. కర్తాల్ మండల కేంద్రంలో విద్యార్థుల కామన్ డెట్ లో ఆహార భద్రత పాటించాలని విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి,ఉన్నతమైన స్థానాలలో నిలబెట్టడానికి ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. కడ్తాల్ గిరిజన బాలుర ఆశ్రమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన కామన్ డైట్ కార్యక్రమంలో పాల్గొని అధ్యపకులకు పలు సూచనలు చేశారు. కామన్ డైట్ ద్వారా విద్యార్థులకు భోజన ఏర్పాటులో సమయపాలన పాటించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు, అనేక సౌకర్యాలు కల్పించారని అన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ లో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నారని వారందరికీ రాజకీయాల కతీతంగా అందరం నమ్మకం, ఆత్మవిశ్వాసం కలిగించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పరేడ్ బ్యాండ్ కొనుగోలు నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభ్యాసం మరియు వసతుల ఏర్పాటులో రాజకీయాలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతానరసింహ,మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి,చేగురి వెంకటేష్ నాయకులు బిక్యానాయక్, బిచ్యా నాయక్, మల్లేష్ గౌడ్,యాదయ్య గౌడ్, గురిగళ్ళ రామచంద్రయ్య, ఎంపీడీవో సుజాత,మండల వ్యవసాయ అధికారిని శ్రీలత,హాస్టల్ వార్డెన్ రాములు, అధ్యాపకులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ





**జగిత్యాల డిసెంబర్ 14 (మనవార్త ప్రతినిధి సాకేత)**
జగిత్యాల పట్టణంలో 33 వార్డు చెందిన వోల్లెం రాయమల్లు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రు.60,000/ వేల చెక్కును,04 వార్డుకు చెందిన చిలుక భూలక్ష్మి రూ 15,000/- రూపాయల విలువ గల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్సీ గారి కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎల్ రమణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దావ సురేష్, %దీ=హా% పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, వొళ్ళెం మల్లేశం, శీలం ప్రవీణ్, వొళ్ళాల గంగాధర్ ,బుర్ర శ్రీధర్ గౌడ్,బత్తిన ప్రణయ్ దీప్, చిగుర్ల భగవాన్ రాజ్, నీలి ప్రతాప్,చెట్టే రమేష్, బండారి మల్లయ్య, పుల్ల గట్టయ్య, ఎన్నమనేని సాయి చరణ్ రావు తదిరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బి.టి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం..



**ఇల్లంతకుంట డిసెంబర్: 14 (మన వార్త ప్రతినిధి బొంగొని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన పున్ని రేణుక-కొమురయ్య కూతురు రమ్య-కుమారస్వామి,వివాహనికి శనివారం10 వేల రూపాయల విలువగల టేకు మంచాలను బీ.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకి ఎల్లప్పుడూ సహాయం అందజేస్తామన్నారు. ఈ సహాయ సేవ శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవ ప్రతినిధులు పున్నిలింగం,అనగోని యాదగిరి గౌడ్,అవినాష్,కనుకయ్య,బండారి రాజు,శ్రీనివాస్,అనిల్,బొంగోని శ్రీనివాస్ గౌడ్,రాజలింగం గౌడ్,శ్రీనివాస్,రమేష్,మల్లయ్య,శంకర్ తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.

# వివాహానికి హాజరైన ఎమ్మెల్సీ రమణ పెగడపల్లి సింగిల్ విండో చైర్మన్ ఓరుగంటి రమణారావు



**జగిత్యాల డిసెంబర్ 14 (మన వార్త ప్రతినిధి సాకేత)**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్స్ లో జరిగిన అల్లీపూర్ మాజీ సర్పంచ్ బాలే చంద్రశేఖర్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో వెంట పెగడపల్లి సింగల్ చైర్మన్ ఓరుగంటి రమణారావు,పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, వొళ్ళెం మల్లేశం, వొళ్ళాల గంగాధర్ ,బుర్ర శ్రీధర్ గౌడ్ తదిరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..



**హుజురాబాద్, డిసెంబర్ 14( మన వార్త ప్రతినిధి):** ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రుల పాలై,ప్రమాదవశాత్తూ జరిగిన సంఘటన పట్ల అలాంటి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉదారతతో అర్హులైన ప్రతి లబ్ధిదారున్ని ఆదుకుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ పట్టణ,మండల,జమ్మికుంట పట్టణ మండల,వీణవంక,ఇల్లంతకుంట మండలాల కు చెందిన 74 మంది లబ్ధిదారులకు 32 లక్షల 54 వేల విలువచేసే సిఎంఆర్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కష్టంలో తోడుండి మాకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట..



**– కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్...**

**హుజురాబాద్,డిసెంబర్ 14( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం స్థానిక కేసీ క్యాంపులోని మహాత్మ జ్యోతిరావు పూలే,మైనార్టీ గురుకుల పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు,కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని,విద్యార్థుల సమస్యలను నేరుగా మా వద్దకు తీసుకురావాలని కోరారు.విద్యారంగ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రభుత్వం వచ్చిన వెంటనే వైద్య,విద్య రంగానికి అధిక నిధులు కేటాయించామని అన్నారు.విద్యార్థుల భోజన సదుపాయం విషయంలో గత ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా తేడా ఉందని,డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు చరిత్రాత్మక ఘట్టమని తెలిపారు.వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం విద్యార్థుల కాస్మోటిక్,డైట్ చార్జీలను 15 సంవత్సరాలుగా పెంచలేదని,గతంలో ఎన్నడూ లేనివిధంగా గురుకులాల అభివృద్ధితో పాటు పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు.అనంతరం వసతిగృహాల్లోని వంట గది,డైనింగ్ హాల్,తరగతి గదులను ఆయన పరిశీలించారు.అలాగే మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థినిలు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు.విద్యార్థులు మొదట విషయ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని భర్తీ చేయాలి..



**–బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్...**

**కరీంనగర్,డిసెంబర్14( మన వార్త ప్రతినిధి):**
విద్యా శాఖ మంత్రి లేకుండానే విజయోత్సవాలు చేసుకోవడం శోచనీయమని విద్యా శాఖ మంత్రి లేని క్యాబినెట్ దేశ చరిత్ర లోనే లేదని మంకమ్మతోట లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జిల్లా బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దొగ్గలి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూరాష్ట్రంలోని విద్యార్థులకు ఈ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోంది.ఎన్నికల ముందు విద్యార్థులకు హామీ ఇచ్చి విద్యార్థుల ఓట్లతో గెలిచిన రేవంత్ రెడ్డి ఇప్పటివరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం పట్ల విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థులతో కలిసి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటము చేయడానికి బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు సిద్ధం అవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు కొట్టే శివ , పోకల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో కొత్త డైట్ ప్రారంభం కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే




**జగిత్యాల డిసెంబర్ 14 (మన వార్త ప్రతినిధి సాకేత)**జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కొత్త డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమం లో పాల్గొనీ,పాఠశాలను, వంటగదినీ పరిశీలించి,హాస్టల్ రోజువారీ డైట్ గైడ్ ను ఆవిష్కరించి,క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెమోంటో లు అందజేసి,విద్యార్థులు,పేరెంట్స్ తో కలిసి భోజనం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గురుకులాలు విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం ,నాణ్యమైన వసతి సదుపాయాలు కల్పించాలని ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.కానీ ఏటా తరగతులు పెరగడం, విద్యార్థుల సంఖ్య పెరగడం,వసతి సౌకర్యాలు,సొంత భవనాలు లేక పోవడం వల్ల విద్యార్థులకు ఇబ్బంది గా మారిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో విద్యార్థులకు నాణ్యమైన వసతి, సౌకర్యాలు బొజనం కల్పించాలని ఉద్దేశం తో 100 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయగా చల్ గల్ లో ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని 40 శాతం డైట్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఎంపి నీ కోరగానే జిల్లా కి నవదోయ పాఠశాల కూడా మంజూరు అయింది అని గుర్తు చేశారు.కాస్మోటిక్ చార్జీలు 75 నుండి 275 పెంచిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థులకు విద్య తోపాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ముఖ్యమని కొన్ని సమస్యలు ఉన్నాయని తన దృష్టికి వచ్చిందని పరిష్కరిస్తామని అన్నారు.8 లక్షల మంది పిల్లలకు 480 కోట్ల ను కేటాయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి,స్పెషల్ ఆఫీసర్ డా.నరేష్, ప్రిన్సిపాల్ చైతన్య,మాజీ సర్పంచ్ లు చెరుకుజాన్,గంగన్న,నాయకులు నక్క ఇంద్రయ్య,నక్కల రవీందర్ రెడ్డి,ఏలేటి రాజీ రెడ్డి,సత్తి రెడ్డి, పురిపాటి రాజీ రెడ్డి,చంద్ర రెడ్డి,మాజీ సర్పంచ్ బోనగిరినారాయణ,సుధాకర్ ,బాపు రెడ్డి, ప్రభాత్ సింగ్ ఠాగూర్,వంశి,యం ఏ అరిఫ్,రాజేష్,నాయకులు,విద్యార్థుల తల్లి దండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున జగిత్యాల బీసీ సంఘం నాయకుల యకుల సంబరాలు



**జగిత్యాల డిసెంబర్ 14 మన వార్తా ప్రతినిధి సాకేత**
రాజ్యసభ ఎంపీగా ఆర్.కృష్ణయ్య గారు ఏకగ్రీవంగా ఎన్నికైన సంధర్భంగా ఆర్.కృష్ణయ్యకి జగిత్యాల జిల్లా బి.సి సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపి అందరికి స్వీట్లు పంచిపెట్టి బీసీ సంఘం నాయకులు సంబరాలు జరిపారు. శనివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో స్వీట్లు పంచిపెట్టారు . ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్.కృష్ణయ్య గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యసభ ఎంపీ గా ఆర్. కృష్ణయ్య మరోసారి ఏకగ్రీవం అయ్యారు. శుక్రవారం రిటర్నింగ్ ఆఫీసర్ నుంచి నియామకపత్రం అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు అభినందనలు తెలియజేసి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్న జగిత్యాల జిల్లా బీసీ సంఘం నాయకులు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య గారు తనపై నమ్మకం ఉంచి రాజ్యసభ సభ్యులుగా తనకు అవకాశం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షులు జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత 45 సంవత్సరాలుగా తాను బీసీలకు చేస్తున్న సేవలను గుర్తించి తనకు రాజ్యసభ సభ్యులుగా అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్టు వెల్లడించారు. పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఉద్యమం నేడు కీలక దశకు చేరుకున్నదని వివరించారు. దేశ ప్రధాని మోడీ పార్లమెంట్లో బీసీ బిల్లుకు అనుకూలంగా ఉన్నారని వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో బీసీలకు అందుతున్న సంక్షేమ పథకాలు యావత్ భారతదేశం మొత్తం అందేలాగా నరేంద్ర మోడీతో చర్చించి రూట్ మ్యాప్ ఖరారు చేసామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బి.సి, ఎస్సీ, ఎస్టీ నాయకులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బీసీ సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బి.సి నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, గంగారెడ్డి, భూపెల్లి లక్ష్మణ్, జక్కుల రాజశేఖర్, సంద రమేష్, పోతు ప్రవీణ్, బెజ్జంకి సతీష్, దుమాల గంగారాం, బోనగిరి కిషన్, బి.సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది..



**–మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, డిసెంబర్ 14( మన వార్త ప్రతినిధి):**రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం స్థానిక బీసీ వెల్ఫేర్ పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు, కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థుల భోజన సదుపాయం విషయంలో డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు చరిత్రాత్మక ఘట్టమని తెలిపారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు మొదట విషయ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగుతారని అన్నారు.అనంతరం వసతిగృహాల్లోని వంట గది, డైనింగ్ హాల్, తరగతి గదులను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్టర్ బి ప్రవీణ్ కుమార్,మండల విద్యాధికారి హేమలత, ప్రిన్సిపాల్ సి ఎచ్ లచయ్య, పేరెంట్ కమిటీ సభ్యులు రజినీకర్, లావణ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు. మరియు ఎస్సీ గర్ల్స్ హాస్టల్ గణేశ్ నగర్ లో కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ , సౌందర్య హాస్టల్ వార్డెన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి..



**–కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరువేద మహిపాల్ రెడ్డి...**

**జమ్మికుంట, డిసెంబర్ 14( మన వార్త ప్రతినిధి):**బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలె పని చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని పలు బూత్ కమిటీలను శనివారం వారి సమక్షంలో వేశారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు భారతీయ జనతా పార్టీ పుంజుకుంటుందని దానికి నిదర్శనమే పెద్ద ఎత్తున బిజెపి సభ్యత నమోదుకు వస్తున్న ఆదరణ అని తెలిపారు.ఇప్పటికే 14 కోట్ల పైచిలుకు సభ్యత్వలతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా లక్షలాది సభ్యత్వాలు జరిగాయని, పెద్ద ఎత్తున యువత మహిళలు సభ్యత్వ నమోదు తీసుకున్నారని, బూత్ కమిటీ ఎన్నికల్లో కూడా యువత మహిళలు, పోటీపడుతున్నారని మహిపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేస్తుందని మైపాల్ రెడ్డి మండిపడ్డారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేయడం కోసం బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ సీటు బిజెపి గెలుపు ఖాయమని మహిపాల్ రెడ్డి ఆశబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి,కంకణాల రమ రెడ్డి, అప్పం మధు యాదవ్, ఇటికాల స్వరూప, కొలకాని రాజు మోడం రాజు, రావుల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కార్మికులకు అండగా ఉంటా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



**తెలంగాణస్టేట్ఇంచార్జ్ భాస్కర్ చారి,డిసెంబర్14 మనవార్త.** ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జెండా ఆవిష్కరన కార్యక్రమము యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య ఆద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో పనిచేసే నాన్ టీచింగ్ స్టాఫ్, డ్రైవర్లు, స్వీపర్లు, అటెండర్లు తదితర కార్మికులకు యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వేతన ఒప్పందం చేస్తామని, ఆరోగ్య భీమా సౌకార్యం కల్పించడానికి కృషి చేస్తానని, అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తానని తేలిపారు. కార్మికులకు స్థానిక సమస్యలు కూడా పరిస్కరిస్తామని తేలిపారు. యూనియన్ అద్యక్షులు వేముల మారయ్య మాట్లాడుతు కార్మికులకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.నారాయణ మాట్లాడుతు బి ఆర్ టి యు నాయకత్వ సంపూర్ణ మద్ధతు కార్మికులకు ఉంటుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ,కార్పొరేటర్లు పన్నాల దేవేందర్రెడ్డి, ప్రభుదాస్,నాయకులు హమాలీ శ్రీనివాస్,డిపిఎస్ స్కూల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మధుగౌడ్, నాయకులు నగేష్, రాందాస్, అశోక్,రజిత, స్వర్ణలత, నాగమణి,బిఆర్ టియు నాయకులు రామాంజనేయులు,సాతం రమేష్,మారుతీరావు,యాకస్వామి,బాల్నర్సిహ్మ తదితరులు పాల్గొన్నారు.